

# ముక్త

కుప్పిలి పద్మ కథలు

# ముక్త

కుప్పిలి పద్మ కథలు

# ముక్త

కుప్పిలి పద్మ కథలు

**MUKTHA** collection of short stories by **KUPPILI PADMA.**
First Edition: August, 1997, Copies: 1000. Second Edition: December, 2013. Copies: 1000. © Kuppili Padma. Publishers: **MUKTA PUBLICATIONS.** Cover design and Illustrations **LAXMAN.** Photo Credit **NOVA.** Cover printed at **PRAGATHI ART PRINTERS.** Composed and designed at **AKSHARA CREATORS**. Printed at **NAVYA PRINTERS.** Copies available at **KUPPILI PADMA,** 201, Vijayalaxmi Apartments, Methodist Colony, Begumpet, Hyderabad-500 016. **VISALANDHRA BOOK HOUSE,** Bank Street, Hyderabad & branches. **NOVADAYA BOOK HOUSE,** Kachiguda, Hyderabad. **DISA PUSTAKA KENDRAM,** Chikkadpally, Hyderabad. e-book: kinige.com

**Rs. 100**

kuppilipadma@yahoo.com
kuppilipadma@gmail.com
www.kuppilipadma.com

ఓటమిలోని సుఖం నన్ను
ప్రలోభపెట్టినప్పుడల్లా
అతను నన్ను హెచ్చరిస్తూనే వుంటాడు

త్రిపురనేని శ్రీనివాస్‌కి

## యిప్పటి వరకూ...

**కథా సంపుటాలు**

| | |
|---|---|
| మనసుకో దాహం | ఫిబ్రవరి 26, 1994 |
| ముక్త | ఆగస్టు 1997, డిసెంబర్ 2013 |
| సాలభంజిక | అక్టోబర్ 14, 2001 |
| మంచుపూల వాన | అక్టోబర్ 14, 2008 |

**నవలలు**

| | |
|---|---|
| పడగనీడలో... | 1995 |
| అహల్య | 1996 |

మహి 2009

**ప్రేమలేఖలు**

| | |
|---|---|
| అమృతవర్షిణి | 1993, 2013 |

**మ్యూజింగ్స్**

| | |
|---|---|
| శీతవేళ రానీయకు | జూన్ 1999, 2009 |

## ముక్తలో


| | | |
|---|---|---|
| వనమాల | ... | 11 |
| ముక్త | ... | 23 |
| కేసు | ... | 37 |
| ఇల్లీగల్ | ... | 53 |
| ఆడిపాడిన యిల్లు | ... | 69 |
| నిర్ణయం | ... | 77 |
| గోడ | ... | 97 |
| క్యూట్‌గర్ల్ | ... | 107 |
| అవసరం | ... | 119 |
| కసాయితల్లి | ... | 135 |
| పాత బంగారులోకం | ... | 143 |
| మనల్ని మనమే... | ... | 149 |
| మమత | ... | 163 |
| తలుపులు | ... | 177 |
| వి.డి.ఆర్.యల్. | ... | 189 |
| మూడు నిమిషాలు | ... | 203 |
| మసిగుడ్డ | ... | 213 |
| గాయం | ... | 221 |



# వనమాల

చంబల్ లోయల్లో వెన్నెల జలపాతం.

పరిగెడుతున్న రైలు. వెన్నెల్లో తడుస్తోంది జీవితం. అంతా పూల వెన్నెల. తేనె వెన్నెల.

"యిక్కడేం చేస్తున్నావు"

వెనక నుంచి ప్రశ్నలాంటి పిలుపు. కంపార్ట్‌మెంట్ డోర్ దగ్గర నిలబడి వున్న మృదుల తలతిప్పి చూసింది. బెర్త్ మీదికి జరిగి తనవేపే చూస్తున్నాడు సౌరభ్. అతని పల్కరింపుకి సమాధానంగా చిరునవ్వు నవ్వి మళ్లీ తన ప్రపంచంలోకి లీనమైంది మృదుల.

రైలు పరుగిడుతోంది. రివ్వున వీస్తోంది గాలి. ఆ గాలికి స్వాగతం పలుకుతోంది మృదుల. వొత్తయిన జల పాతం లాంటి ఆమె కురులు గాలికి అలలు అలలుగా కదులుతున్నాయి. ఆమె ధరించిన తెల్లని పైజమా కుర్తా-వెన్నెల వెలుగుల్లో మెరుస్తున్నాయి. ఆమె కంపార్ట్‌మెంట్ లోకి దిగివొచ్చిన చందమామలా వుంది.

గాలిని చీలుస్తో వెళ్తున్న రైలు శబ్దం మినహా మరే చప్పుడు వినిపించడం లేదు. చంబల్ లోయల్లో మహా నిశ్శబ్దం. నిశ్శబ్దంగా వెన్నెల ఆకాశం నుంచి నేల మీదకి పాదం మోపుతోంది. ఆ నిశ్శబ్దాన్ని అనుభవిస్తున్న మృదులని చూస్తుంటే కాసింత వింతగా అన్పించింది సౌరభ్‌కి. మళ్ళీ ఆమెని ప్రశ్నించి అమె అనుభూతిని భగ్నం చేయదల్చుకోలేదతను.

వుండుండీ రైలు కూతవేస్తోంది. అప్పుడప్పుడూ వేగం మందగిస్తోంది. యెందుకనో రైలువేగం తగ్గినప్పుడల్లా సౌరభ్‌కి అసహనంగా అనిపిస్తోంది. రైలు చంబల్‌లోయల్ని యెంత తొందరగా దాటిపోతుందా అని అతను యెదురు చూస్తున్నాడు. వొక జీవితకాలంపాటు ఆ వెన్నెల్లో, ఆ లోయల్లోంచి ప్రయాణించాలని వుంది మృదులకి. ఆమె కళ్ళు వెన్నెలని రెప్పల కిందకి పొదువుకుంటున్నాయి.

సౌరభ్ కళ్ళు మాత్రం కంగారుగా వున్నాయి. అతని రెప్పల కింద భయం గూడు కడుతోంది. ఆ భయానికి తగ్గట్టే యీసారి రైలు వేగం మరింత మందగించింది. అతను విండో దగ్గరికి జరిగి యేదైనా స్టేషన్ వచ్చిందేమోనని వెతికాడు. కనుచూపు మేరంతా లోయలు. ట్రాక్ పై వెళుతున్న రైలు పక్కనే మరో రైలు పట్టాలు. పట్టాకి నడుమ ఖాళీస్థలంలో మొక్కలు. తెల్లపూలు విరబూసిన చెట్లు.

క్రమేపీ రైలు వేగం చిన్నపిల్లాడి నడకలా మారింది. ఆ వొక్క క్షణం చాలు మృదులకి. కొండలోయల్లోకి జారిపడే జలపాతంలా ఆమె కంపార్ట్‌మెంట్ నుంచి నేలమీదికి దూకింది. సౌరభ్ తుళ్ళిపడ్డాడు. తను చూస్తున్నది వాస్తవమో కాదో అతనికి అంతుపట్టలేదు. అతనిలోని రక్తమంతా ముఖంలోకి పొంగి క్షణంలో చల్లారిపోయింది. ఆందోళనతో డోర్ దగ్గరికి పరిగెత్తాడు.

మృదుల కుందేలు పిల్లలా యెగిరెగిరి పూలు కోస్తుంది.

“మృదులా... మృదు... ఏయ్... ఆర్ యూ మ్యాడ్... కమాన్...” రొప్పుతూ అరుస్తున్నాడు.

‘రైలు కూత పెట్టి కదలబోతుంటే పూలకొమ్మల గుచ్ఛంతో ఛెంగున రైల్లోకి యెగిరింది. ఆమె వైపు కోపంగా చూసి కూపెలోకి వెళ్ళిపోయాడు. ఆమె లోపలికి వచ్చింది.

బెర్త్ మీద పడుకున్నాడు. పూలగుచ్ఛాన్ని అతని కళ్ళ మీద వూపింది. పూలరేకుల మీది మంచుబిందువులు అతని కన్రెప్పలని ముద్దాడాయి. కళ్ళకి చేయి అడ్డు పెట్టుకున్నాడు.

"కోపం వచ్చిందా," నవ్వుతూ అడిగింది.

అప్పటికి అతను ఆందోళన నుంచి కాస్త తేరుకున్నాడు.

కళ్ళ మీద నుంచి చేయి తీస్తూ, "అర్ధరాత్రి అలా డోర్ బార్లా తీసి నిలబడటమేంటి? అలా రైలు దిగిపోవటమేంటి? అసలా అటెండర్ యెక్కడ? పేరుకి ఫస్ట్‌క్లాస్. వొక్కరూ కనిపించరేం," అసహనంగా అన్నాడు.

"యేయ్, యేయ్ కూల్‌డవున్. బి.పి హఠాత్తుగా పెరక్కూడదు యీ వయస్సులో," చిలిపిగా అంది.

"బి.పి. యూ... నాకేం పెరగలేదు. యేదో రాత్రివేళ రైలు వెళ్ళిపోతే... యెలా... కాస్త ఆందోళన... అంతే," అన్నాడు.

"బి.పి. పెరగలేదా... స్వెటర్ వేసుకున్నా ఆ చెమటలేంటి?" అంది.

"నీకంతా నవ్వులాటగా వుంది. యేమనుకున్నావ్ అవి? చంబల్ లోయలు తెలుసా?" అన్నాడు.

"అయితే?"

"అరే చంబల్ లోయలంటే తెలియదా యేంటి."

"అంటే నువ్వేం అనుకుంటున్నావో చెప్పు," అంది కిటికి పక్కన కూర్చుంటూ.

ఆమె వొడిలో తలపెట్టుకొని పడుకొంటూ, "చంబల్‌లోయల్లో దొంగలుంటారు. బందిపోట్లు తెలియదా? నిన్ను యెత్తుకపోతే," చిన్నపిల్లలకి చెపుతున్నట్లు చెప్పాడు.

"నిజమే సుమా. ఆ వెన్నెల వో బందిపోటు. యెక్కడికైనా యెత్తుకుపోగలదు. యిక ఆ లోయల రస్టిక్‌బ్యూటి పెద్ద దొంగ. నీ నుంచి నన్ను అవి లాక్కుపోతాయని నీ బెంగ కదూ! నే వెళ్ళిపోవాలనుకుంటే నువ్వు ఆపగలవా" అంది.

"మరి నేనూ'...' బేలగా అడిగాడు.

"నీకు రావాలనిపిస్తే రా," అతని చెవి వెనక పూలకాడతో గీతలు గీస్తు అంది.

"మానై."

"అలా నేను నాకు నచ్చినదారిలో వెళ్ళిపోతే? ఆ దారి నీకు నచ్చక పోతే?"

"యేం నచ్చటమో. నీతో యెక్కడికైనా వెళ్ళాలంటే భయమేస్తుంది. యెడారో, అరణ్యమో, సముద్రమో- ముందువెనక చూడవ్. అలా వాటి ల్లోకి వెళ్ళిపోతావేంటి? నీకు భయమేయదా'," అన్నాడు.

"భయమా? నాకా... నేనెక్కడ పెరిగాననుకున్నావ్... యెలా పెరిగా ననుకున్నావ్" అంటూ వెన్నెలలోయల్ని చూస్తు పట్టుచీర నేసినంత నిదా నంగా గతాన్ని చెప్పటం మొదలుపెట్టింది.

"నీకు తెలుసుకదా మా నాన్నగారు ఫారెస్ట్ ఆఫీసరని. మా చిన్నతనం లో ఆయన విశాఖ దగ్గర అరకులో పనిచేసేవారు. మేమున్న పల్లె పేరు పూలబంద. నవంబర్ వచ్చిందంటే పసుపువచ్చ, యెరుపు, తెలుపు రంగు పూలతో, ఆకుల్తో అడివంతా సీతాకోకచిలకలా వుండేది. మా అమ్మా నాన్నల స్నేహితుల పిల్లలు, నేనూ, అన్నయ్య, అక్క వో పది పదిహేను మంది పిల్లలం తయారయ్యేవాళ్ళం. రెండు జీవులపై అడవిలోకి ప్రయాణం. పచ్చికపై గుంపులు గుంపులుగా సీతాకోకచిలుకలు. ఆ గుంపంతా వొకే రంగులో వుండేది. యెవరైనా వచ్చినా. యేదైనా వెహికిల్ వచ్చినా చాలా బద్ధకంగా యెగిరి అలా దారి యిచ్చేవి. వో చోట వూదావి గుంపుగా వుండేవి. మరోచోట నల్లనివి. వాటిపై డిజైన్స్, ఆ రంగులు భలే వుండేవి. అడవిలో అలా అలా లోపలికి వెళ్ళేవాళ్ళం. పావురాలు, చిలకలు, పాల పిట్టలు, పిచ్చుకలు, కాకులు, గద్దలు, గువ్వలు యిలాంటి వాటిని మనం గుర్తుపట్టగలం కదా. అక్కడేమో చాలారకాల పక్షులు కనిపించేవి. ఆరంజ్ రంగుపై లేతాకుపచ్చ చుక్కలున్న పిట్టలు. బూడిదరంగు పక్షులు. యిలా రంగురంగులవి. వాటి పేర్లు తెలియవు. యిండియన్ బర్డ్‌వాచింగ్ పుస్తకం తెరచి ఆ పిట్టల పేర్లు కనిపెట్టాలని తెగ తాపత్రయపడేవాళ్ళం. యింతలో ఆ పిట్టలు యెగిరిపోతుండేవి. పేర్లు తెలియని ఆ పక్షులకి మేమే నామకరణం చేసేవాళ్ళం. చీకటి పడటాన్ని చూడటానికి యెత్తయిన ప్రదేశానికి చేరుకునేవాళ్ళం. నల్లని మంచుతెర సుతారంగా హిమా

లయాల్ని కప్పుకున్నట్టుండేది. రాత్రివేళ పెద్దవి చిన్నవి పాములు చాలానే కనిపించేవి. అన్నయ్యకి, అక్కకి పాముల్ని చూడటం సరదా. పాము చాలా సొగసుగా వుంటుందనేవాళ్ళు. వాళ్ళ కళ్ళెప్పుడూ పాముల్ని వెతుకుతుండేవి. నేనూ వెతికేదాన్ని. కాని యిష్టంతో కాదు, భయంతో. అడివిలో జంతువులని చూడటానికి ప్రయాణాలు,'' అని యింకా ఆమె చెప్పబోతుంటే అతను ఆమె మాటలకి అడ్డువచ్చాడు.

''జంతువులని చూడటానికి ప్రయాణాలా? జూకి పోదామంటే ఆసక్తి చూపించేదానివి కాదుగా,'' కంప్లైనింగ్‌గా అడిగాడు.

''యెవరిని యెప్పుడు యెక్కడ చూడాలో అక్కడే చూడాలి. వీరుణ్ని యుద్ధభూమిలో, పులిని అడవిలో! పులిని చూడాలని బోల్డన్ని ప్రయత్నాలు చేశాం. పులిని చూడాలనే నా వుబలాటం చూసి నాన్నగారు పులి తిరిగే ప్రదేశాలు తిప్పారు. యెక్కడా కనిపించలేదు. నన్ను సంతోషపెట్టడానికి పులిని చూసిన సాంబాని చూపించారు. ఆ వూరి పేరు నంది గురువు. సాంబ వూర్లో వుండడు. వూరవతల అతనికి కొద్దిగా పొలం వుంది. ఆ పొలంలో చిన్నపాక. సాంబ వొక్కడే వుంటాడు. పులి గురించి సాంబతో మాట్లాడాను. మా మాటలు పొల్లుపోకుండా చెప్పనా,'' అడిగింది.

''వూఁ''

''కాని యిది పూర్తిగా సాంబా భాషలో వుండదు,'' అంది.

''పులిని చూశావా? యెక్కడా?'' అడిగానతన్ని.

''యిక్కడే,'' అన్నాడు సాంబ.

''నీ యింటి ముందే?''

''ఆఁ''

''నిన్నేం చేయలేదా?''

''నన్నా? నన్నేం చేయదు.''

''యెందుకని?''

''నన్నేం చెయ్యొద్దని అడిగానుగా పులిని.''

''చెయ్యొద్దని అడిగావా పులిని? యెలా? పులికి నీ మాటలు అర్థం అవుతాయా?''

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2356**

* * *

**Read other books by Kuppli Padma @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Kuppili+Padma&id=495**